

# తోడు

— వేలూరి-ఉషశ్రీ

ఆఫీసుకి రాగానే - నా సీటు దగ్గర బల్లమీద - శుభలేఖ కన్పించింది. తెరిచి చూశాను.

'ఫణిసుందరికి - నరేంద్రకి పెళ్ళి' - అని చెప్పే ఆ కార్డు చూడగానే నాకు చాలా ఆశ్చర్యమనిపించింది.

నిజం. ఆశ్చర్యమే!-

ఎందుకంటే - ఫణిసుందరికి పెళ్లి - పెళ్లికావాలన్న విషయం ఆలోచించడం మానేసి కూడా దాదాపు పదేళ్లయిపోయింది.

ఫణిసుందరంటే -

నేనూ, తనూ పదేళ్ల క్రితం విజయవాడలో కలిసి పని చేశాం. ఎక్కడో గోదావరి జిల్లాలో ఒక మారుమూల పల్లె నుంచి కొత్తగా బి.ఎ. చదువుకుని వచ్చింది తను. నేనూ కొత్తగా చేరాను బి.ఎస్‌సి. పాసయి. మిగిలినవాళ్లందరూ మగవాళ్లు కావడంతో మేం ఇద్దరం కలిసి ఎక్కువగా ఉండేవాళ్లం.

అప్పటికి హాస్టలు వసతులు లేవు. కలిసి గది తీసుకుని ఉండేవాళ్లం. తోడు వచ్చిన తన తమ్ముడు, దింపడానికి వచ్చిన మానాన్న వెళ్లిపోయాక - మేమిద్దరం కలిసి ఉంటూ, షిప్టు డ్యూటీలు చేసుకుంటూ, ఎవరికి వీలైనపుడు వాళ్లం - లేదా కలిసి, వంట చేసుకుంటూ, పుస్తకాలు చదువుకుంటూ - పాత్రలని చర్చించుకుంటూ, కృష్ణా బారేజి - దుర్గగుడి - అప్పుడప్పుడు సినిమాలు - సందడిగానే గడిచేది.

ఆ రోజులు, కలిసి తిరిగిన ప్రదేశాలు నెమరు వేసుకుంటూ ఉంటే, ... చాలా ఏళ్లయి పోయింది తననిచూసి అన్పించింది. తప్పకుండా వెళ్లాలి - అనుకుని శలవుకి అప్లికేషను రాసి, పంపించాను.

• • •

రైల్లో గమ్యం చేరేవరకూ - రకరకాల ఆలోచనలు... గతం తాలూకు నెమరువేతలు...

పెళ్లి యింటికి వచ్చేసరికి - ఇల్లంతా గిరగిరా తిరుగుతూ పెళ్లికూతురు తను అవునా, కాదా అన్న సందేహాన్ని కల్గించేలా ఉంది ఫణి... చూడగానే బోలెడు సంతోషించింది. నా రెండు చేతులూ పట్టుకుని- అచ్చంగా పదేళ్ల క్రితంలాగే - తన మెడచుట్టూ వేసుకుని ..."వస్తావో రావోనను కున్నాను గిరీ!... నిజంగా కొండంత అండ వెంట ఉన్నట్లే... యింక నిశ్చింతగా..."

"పెళ్లి చేసుకోవచ్చు!" మధ్యలో అందుకుని అన్నాన్నేను.

పెద్దగా... హాయిగా ... సందడిగా నవ్వింది - ఫణి.

తల్లి, తమ్ముళ్లు, చెల్లెళ్లు ఉన్నా - పల్లెటూరి అమాయకత్వం, డాంబికంగా కన్పించాలనే ప్రయత్నమే తప్ప - వ్యవహారజ్ఞానం అసలులేని ఫణి

తరవు వాళ్లెవరూ పెళ్ళి పనుల్లో కల్పించుకోలేదు. అయినా ఫణి హెచ్చరికలతో, నా చొరవతో... పెళ్లి ముహూర్తం దగ్గరికి వచ్చేసింది.

–నేను తెచ్చిన చీరకట్టి పెళ్లి కూతుర్ని చేశాను.

ఫణి తమ్ముడు రామచంద్ర కోరికమీద పెళ్లి కూతురు అలంకరణలన్నీ శ్రద్ధగా చేశాం. తమ కోసం నిలబడి, పెళ్లిని వాయిదా వేసిన అక్కని కళ్ల నిండుగా చూసుకుంటూ ఫొటోలు తీశాడు రామచంద్ర... చెమర్చిన కళ్లను చూస్తుంటే... నాకు మనసు ద్రవించింది.

–ఫణిలో పెద్దగా మార్పులేదు – అక్కడక్కడ తలలో నెరిసిన వెంట్రుకలు తొంగి చూస్తున్నాయి కానీ. మనిషిలో చురుకు, జీవం – ఆత్మవిశ్వాసం, ఎవరిపైనా ఆధారపడిలేదన్న స్థైర్యం –... అన్నిటితో నిండుగా కన్పిస్తోంది...

పెళ్లికి అనుకున్న సంఖ్యకంటే ఎక్కువే వచ్చారు జనం. అందరికీ అన్నీ అందాయో లేదో చూసుకుంటూ, భోజనాల కార్యక్రమమౌతుంటే ... "బాగా అలిసిపోయావక్కా, ఇంక మేం చూసుకుంటాం. నువ్వు కొంచెం సేపు విశ్రాంతి తీసుకోమని" రామచంద్ర అంటే, నిశ్శబ్దంగా ఉందనిపించిన గదికి వచ్చి – మాగన్నుగా పడుకున్నాను.

"... ఎట్లాగయితేనేం... పెళ్ళి అయిపోయింది. మూడు ముళ్లూపడ్డాయి!"

"అదేం పిన్నీ – అట్లా అంటున్నావ్?"

"– నీకు తెలియదే పిచ్చి మొద్దూ! గంతకు తగ్గ బొంతని నలభయ్యోపడిలో పడ్డాక, పూర్తిగా ముగ్గుబుట్టయిన వాడికి తలకి రంగేసి పెళ్ళి చేసుకుంటోంది! అదిచాలక ఆ అలంకరణ లేమిటి? ఇలాంటి వాళ్ల కోసమే పెట్టిన ఏ రిజిస్ట్రీ మేరేజో చేసుకోక, తళుకులలోలకులూ, మెరుపుల చీరలూ కట్టుకుని, ఆపకపకలూ, వికవికలూ ఏమిటే బాబూ! – అందుకే ఏ వయసుకు తగిన ముచ్చట ఆ వయసులో అన్నారు!"

"చాల్లే పిన్నీ! ఏదో సరదాలుంటాయి – అయిన వాళ్లు కల్పించుకుని చేయక పోతే–యింటిని ఒకదారిలోకి తెచ్చేసరికి యీ వయసొచ్చింది. అందు కని మానేసుకోవాలా?..."

"– సరేలే మానేసుకోక పోతే – ఊరేగుతుంది! నాకెందుకు ఒక్క పూట ఉండిపోయేదాన్ని!"

...వినిపిస్తున్న మాటలతో నిద్ర తేలిపోయింది –కళ్లు తెరిచి చూస్తే, ఫణి పినతండ్రి భార్య, ఆవిడ చెల్లెలి కూతురు బట్టలు సర్దుకుంటూ కన్పించారు.

ఇదీ! – అయినవాళ్ల సహకారం! ఇందుకే కాబోలు ఫణి అయిన వాళ్లందరికీ చాలా దూరంగా ఉండేది.

తల్లిని ఇద్దరు పిల్లలను వదిలి – తండ్రి మిలటరీలోకి వెళ్లాడు. రిటైరయి పూర్తిగా యింటికి వచ్చేసే నాటికి ఇంకో ఇద్దరు మగపిల్లలు, ఒక




**కరిగేది–పెరిగేది**

సరదాలూ, షికార్లతో ఈనాటి అవకాశాన్ని పోగొట్టుకుంటే–రేపు కూడా అలాగే జరుగుతుంది. ఇలా కాలం కరుగుతుంది, సోమరితనం పెరుగుతుంది.

ఆడపిల్లతో సంసారం పెంచాడు. తల్లికి పసుపు కుంకుమగా వచ్చిన పొలం మీద డబ్బుతో, స్వంత యిల్లు కాబట్టి ఇల్లు గడిచింది. మిలటరీ ఉద్యోగంలో రిటైరయ్యాడు కనుక పిల్లల చదువులకి ఫీజులు అవసరం లేకపోయాయి.

ఫణికి బి.ఎస్సి. డిగ్రీ చేతికి వచ్చింది. ఆడపిల్లలు ఉద్యోగాల్లోకి వస్తున్న కొత్త రోజులు కనుక అప్పట్లో వెంటనే ఉద్యోగం వచ్చింది. తను ఉద్యోగం చేసుకుంటూ అల్లరి చిల్లరగా తిరుగుతున్న తమ్ముళ్లని దార్లో పెట్టడానికి ప్రయత్నించింది. చేస్తున్న డిపార్ట్‌మెంట్ పలుకుబడి కలిగింది కనుక తెలిసిన లెక్చరర్ల ద్వారా డిగ్రీలు యిప్పించి యిద్దరు తమ్ముళ్లకి టీచర్ల ఉద్యోగాలిప్పించింది. అప్పుడే ఉద్యోగం చేయను అన్న మూడో తమ్ముడుకి ఎమ్మేవరకు చెప్పించింది. ఓవర్ టైములు చేస్తూ, ట్యూషన్లు చెప్తూ – తన కుటుంబం కోసం పాటుపడింది. చిన్న యిల్లు కొనగలిగింది. తను ఇంత చేసినా ఎవరూ ముందుకు రాలేదు. తన తండ్రి కూడా బాధ్యత తీసుకోలేదు.

–అటువంటి ఫణిని గురించి వాళ్ల చుట్టాలు యిలా మాట్లాడుకుంటూంటే చిరాకనిపించింది. తేలిపోయిన నిద్ర యింక రాదని లేచి, బయటికి



**అమెరికాలో...**

అమెరికాలో సుమారు మూటయాభై టెలివిజన్ కేంద్రాలు ఉన్నాయి. ఇక ఛానల్స్ చెప్పక్కరలేదు. అయినా పత్రికల అమ్మకాలు అక్కడ పెరుగుతూనే ఉన్నాయి. అమెరికాలో ప్రస్తుతం 20 వేల వారపత్రికలు, మాసపత్రికలు, త్రైమాసిక పత్రికలు ఉన్నాయి.

వచ్చాను.

విజయవాడలోనే మాతో పనిచేసిన ఆనందమూర్తి కన్పించాడు. –ఇంకో ఇద్దరితో కలిసి మాట్లాడుతూ. ఎదుట పడటమా, మానటమా అని క్రీనీడ పడుతున్న చోట మెల్లనానుకుని నిల్చున్నాను. వాళ్ల మాటలు సర్దన్నా – వినిపిస్తున్నాయి.

"... మొత్తానికి ఫణి సుందరికి పెళ్లయిపోయింది !"

"... ఆ. హా – మన సస్పెన్సు విడిపోయింది. ఎవర్ని చేసుకుంటుంది, ఎవర్ని చేసుకుంటుంది. అని తెగ కంగారు పడ్డాననుకోండి! ఎంత చెడ్డా ఒక శాఖ వాళ్లం కదా !"

"అదేమిటోయ్ మూర్తీ – అలా అంటున్నావ్ – ఎవర్ని చేసుకుంటుందోనని అంత సస్పెన్సు భరించావా?..."

"కాదుటండీ మరి ! ఇదిగో ఎవరితో అనకండి – ఎవరితో అంటే ఏం ఉందిలే – అయినా ఎవరికి తెలియదు కనుక – ప్రభాకరరావు అని – వాడూ పెళ్లికి వచ్చాడు. ఎంత ధైర్యంరా బాబూ ఆడవాళ్లకి! పెళ్లికి పిలిచిందిట – తను వచ్చాడుట – సిగ్గులేకపోతేసరి – యికిలించుకుంటూ చెప్తున్నాడు. వాడితో పదేళ్ల కిందటి ఆవిడ ప్రేమాయణం ఎవరు మర్చిపోయారు!? అందరూ నానా మాటలూ అంటే ఉరిపోసుకోవడానికి ప్రయత్నించి నిద్ర మాత్రలు మింగితే – హాస్పటల్ ఖర్చు, వ్యవహారం! నేను లేనూ అపుడు! – వాడు కన్నడదేశానికి ట్రాన్స్‌ఫరు చేయించుకోపోలేదూ?"

"–అబ్బ – అంతవరకూ వచ్చిందా?"

"మరేమనుకున్నారు! వాడు అలా ట్రాన్స్‌ఫరు అయిపోయాడనుకుంటే – ఇంకోడు – అనంతం వచ్చాడు. వాడ్ని తగులుకుంది!–

"... అవునవును – వాడూ వచ్చాడు పెళ్లికి. ఈవిడతో పెళ్లి తప్పిపోయిందన్న సంతోషం కాబోలు కుర్రకుంకకి – పెళ్ళి పందిరంతా వాడే తిరుగుతున్నాడు!..."

"నిజం గురూ! గొప్ప ట్రాప్! ఎంత అతుక్కుని తిరిగారు యిద్దరూ – పండులాంటివాడు – పాపం, పసివాడు లాంటివాడు జీవితం బలయిపోయిందనుకున్నాం! వయసులో పెద్దది–"

"వయసుదేముందండీ! – మన ఆగస్టీను తనకంటే పదేళ్లు పెద్దదయిన జానకిని చేసుకుని కొడుకుని కనలేదూ?–"

"–వాళ్ల కేసు వేరు గురూ – యీవిడేమైనా మూడదగ్గ ముఖమా – ముఖం నిండా మచ్చలూ, మాట్లాడుతుంటే ఎదుటివాడి ముఖంపైన పడే తుంపర్లూ – చమ్కీ వేషాలేసినా, పూసల గాజులూ, దండలేసినా – అదేం మేకప్ రా బాబూ భగవంతుడు రూపమివ్వలేదు సరే – తనేమిటో తెలుసుకోవద్దూ!

– ఆడదికదా అని మాట్లాడటమే కాని–"

"అవునవును... ఆ రూపానికి తోడు హృదయ సౌందర్యం అంతంత మాత్రమే!"

ఘొల్లున నవ్వారు ముగ్గురూ–

"ఛ – నా ఉద్దేశ్యం అదికాదోయ్ – మనసునిండా అసూయే ఎవరి గొప్పనూ మెచ్చుకోదు – తల బిరుసుతనం – చెప్పినది లెక్కచేయదు. అందుకనే పాపం – కాన్ఫిడెన్షియల్ రిపోర్టు రెండుసార్లు – బ్రహ్మాండంగాపటం కట్టించుకునేలా పాడుచేశారు మనవాళ్లు!"

–మళ్లీ నవ్వారంతా.

వాళ్ల మాటలు విం టుంటే – ఆ మాటలు ఫణి గురించేనని అర్థమవుతుంటే – చాలా బాధ అన్పించింది. ప్రభాకరరావుతో ఫణి మొదటి పరిచయం నాకు తెలుసు. అతగాడి మంచి తనం గురించి, ఆయన సహృదయత గురించి చెప్తూండేది తను. వాళ్ల రెండో తమ్ముడిని దార్లో పెట్టింది ఆయనేట! చాలాసార్లు ఆర్థికంగా ఆదుకునేవాడు. ఎప్పుడైనా నైట్ డ్యూటీ నుంచి వస్తూ, కలసి నడిచేవాళ్లమనేది. తమ్ముడికి రెక్కలు రాగానే పెళ్లి చేసు కుందా మనుకున్న తనకి, ప్రభాకరరావుకి తనలో పెళ్లి ఉద్దేశ్యం లేదనేసరికి తట్టుకో లేక, నిజంగానే నిద్రమాత్రలు మింగేసింది. ఆ నైరాశ్యం నుంచి తనని తప్పించడానికి – యిద్దరం కలసి ఎమ్మే చదివాం.

ఎమ్మే పరీక్షలు వ్రాశాక, నాకు పెళ్లి, ట్రాన్స్ఫర్ 'అంతా అయిన తరువాత – పదేళ్ల తరువాత యిదుగో యిదే రావటం.

"ఇదుగో అమ్మాయ్! ఇక్కడున్నావా – నీ కోసం తెగ తిరుగుతున్నా ననుకో! అత్తవారింటికి ఫణితో నువ్వూ వెళ్లాలమ్మా యింకెవరూ లేరు కాదనకు!" అంటూ ఫణి వాళ్లమ్మగారు చేతులు పట్టుకుని అడుగుతుంటే – సరేననక తప్పలేదు నాకు.

గృహప్రవేశం, సత్యనారాయణ వ్రతం, దీపారాధన – భోజనాలు అన్నీ అయే సరికి – విశ్రాంతికి కొంత సమయం దొరికింది. వాళ్లత్త వారింట్లో మేడమీదికి చేరి – నేను, ఫణి మేను వాల్చాం.

"– చాలా రోజులు... అహః ఏళ్లయిపోయిందిగదే – పెళ్లి హడావిడిలో ఏం తింటున్నావో – ఏం చేస్తున్నావో – ఏదీ దగ్గరుండి చూసుకో లేకపోయాను. మనసు విప్పి మాట్లాడుకునేందుకు కూడా లేక పోయింది" – అంది ఫణి నా మీద చేయివేస్తూ.

"ఇంతకంటే ఏం కనుక్కోవాలి. నాకేం పరాయి దానివా•నువ్వు?" అన్నాను.

".. ఇలా ఓదార్పుమాట విని ఎంతకాల మయిందో తెలుసా గిరీ". అంటుంటే తన కళ్లు చెమర్చాయి.

"తను కొంత తేరుకున్నాక – "కొత్త పెళ్లి కూతురివి. కన్నీళ్లు పెట్టుకోకూడదు. తుడుచుకో – ఎవరైనా చూస్తే బాగుండదు..." అన్నాను.

"కొత్త పెళ్లి కూతుర్ని! నలభై దాటుతున్నాయి – నిజానికి నా కూతురికి పెళ్లి చేయవలసిన సమయం యిది–పుట్టి ఉంటే. రాముడు పట్టు బట్టాడని ఒప్పుకున్నానే కాని ... వాడే వాడికి సంబంధాలు తెస్తున్న వాళ్లందరితోనూ చెప్తూ వస్తున్నాడు – మా అక్కకి పెళ్లయితేనే తను చేసుకుంటానని!... వాడు తెచ్చిందే ఈ సంబంధం! – ఒక్కటి గిరీ... కుదుటపడదేమోననుకున్న కుటుంబం ఒకదారికి వచ్చింది. తమ్ముళ్లు స్థిర పడ్డారు. ఇంక చెల్లే మిగిలింది. దానికీ ఒక సంబంధం చూసి ముడిపెడ్తే – యింక బెంగలేదు నాకు! చాలా సంతృప్తిగా, రిలీఫ్‌గా ఫీలవుతున్నాను గిరీ!..."

అంది ఫణి.

"అవును ఫణీ!... చూస్తూంటే నాకూ సంతోషంగా ఉంది. బాధ్యత తెలుసుకుని తమ్ముళ్లు నిలబడటం గొప్ప విషయం!"

"అవును! తమ్ముళ్లు నిలబడి చేస్తున్నందుకు ఆయనా మంచివారే దొరి కారు! ఆయనకీ యింటి బాధ్యతలతో ఇప్పటిదాకా సరిపోయిందిట – ఆడపిల్లల పెళ్ళిళ్లయిపోయాయి. మగపిల్లలున్నారు. ఉద్యోగాలు చేసుకుంటున్నారు. బాధ్యతలూ అవీ తెలిసిన మనిషనే నేనూ ఒప్పుకున్నాను!"

"... స్నేహితులిద్దరూ మాటల్లోపడి టైం మరిచిపోయినట్లున్నారు..." అంటూ వచ్చాడు నరేంద్ర, ఫణి వాళ్లాయన.

ఇద్దరం లేచి కూర్చున్నాం–

నిండుగా పెద్దమనిషి తరహాగా ఉన్నాయన్ని చూస్తుంటే గౌరవభావం కలుగుతుంది, ఎవరికైనా. మాటల్లో, మర్నాడే నేను బయలుదేరుతున్నానని చెప్పింది ఫణి, ఆయన్తో.

"గిరిజగారూ! అప్పుడేనా – ఇంకో రెండు రోజులుండి వెళ్లాలి!..." అన్నాడు నరేంద్ర.

"ఇప్పుడుకాదు. మీరు కొంచెం సర్దుకున్నాక మళ్లీ వస్తాను. అప్పుడు రెండు రోజులుకాదు – నెల రోజులుంటాను" అన్నాను.

"మాట నిలబెట్టుకోవాలి మరి! అన్నట్లు ఫణీ – ఇంక బయల్దేరు. మీ యింటికి వెళ్లాలనుకుంటాను. కింద హడావిడిపడ్తున్నారు. అమ్మ చెప్పమంటే వచ్చాను – మీరూ రండి..." అంటూ మెట్లవైపు నడిచారాయన.

ఆయన్ననుసరిస్తున్న ఫణిని చూస్తుంటే అన్పించింది –

పెళ్లికి వయసుకాదు ... అర్థం చేసుకునే మనసు కావాలి! వయసు పొంగులు, కట్నాల తర్జన, భర్జనలు, పెట్టుపోతల ఆరళ్లు, పెళ్లి ముందు పరిచయాలను గురించిన సంఘర్షణలు, అసంతృప్తులు, – అన్నీ వయసుతో చల్లారిపోతాయ్.

నిజానికి –నిలకడగా ఆలోచించగలిగే వయసొచ్చాక పెళ్ళి చేసుకుంటేనే మంచిదేమో!

– ఇద్దరికీ బాధ్యతలు తీరిపోయాయి. ఎవరూ ఎవరికీ భారం కాదు. ఇక ఒకరికి ఒకరు తోడు!

అవును–ఇద్దరూ జీవితం చివరివరకూ ప్రశాంతంగా బ్రతికేయగలరు.

## బంగారమైతే మాత్రం...



ప్రముఖ రచయిత ఇసాక్ సింగర్ ఒకసారి ఒక నవల రాసాడు. "అది చాలా పెద్దదై పోయింది –కాబట్టి దాన్ని మూడోవంతు తగ్గించి కుదించాలి" అన్నాడు ప్రచురణకర్త. కుదించేసాడు సింగర్. ఇది చూసి సింగర్ మిత్రుడు అన్నాడిలా "చూడు నువ్వీ పని చేసి ఉండ కూడదు."

"ఎందుకు చేసి ఉండకూడదు? ప్రచురణ కర్త చెప్పిందానిలో అర్థముంది. బంగారమైతే మాత్రం టన్నుల కొలదీ ఎవరు మోయటానికి ఇష్టపడతారు?" అన్నారు ఇసాక్ సింగర్ నవ్వుతూ!

## గుర్రప్పందెంలో గెలిపించిన కల



ఆస్కార్ అవార్డ్ అందుకున్న సినిమా రచయిత ఇ.ఇ.క్లార్క్ పదిహేనేళ్ళ వయసులో ఒక విచిత్రమైన కల కన్నాడు. బ్రిటిష్ గుర్రపు పందాల ఫలితాలు ప్రకటించబడిన ఒక వార్తాపత్రికలో 'మున్నా' అనే గుర్రం గెలుపొందినట్టు చదివాడు క్లార్క్ ఆ కలలో. రెండు సంవత్సరాల తర్వాత, నిజంగానే గుర్రపు పందాలలో 'మున్నా' అనే గుర్రం పరిగెడుతోందని అతనికి తెలిసింది. 'సాహసం శాయరా డింబకా! అనుకుని సాహసం చేసేసాడు. తన రెండు వారాల జీతాన్ని ఆ గుర్రం మీద గుడ్డిగా పందెం కాసాడు. 'మున్నా' నిజంగానే గెలిచింది.